**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.03.12.2018.**

# ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడ్డ 51 మంది ఈవ్‌టీజర్‌లకు కౌన్సిలింగ్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు, మహిళలకు భద్రత మరియు రక్షణ కలిగించేందుకు విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ కృషి చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా నగరంలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులను ఈవ్‌టీజింగ్ చేస్తున్న వ్యక్తులను "మహిళా రక్షక్" బృందాలు అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

ఈ నేపథ్యంలో ఈ మధ్య కాలంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ కళాశాలు, స్కూల్స్ పరిసర ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడిన 51 మంది ఈవ్‌టీజర్స్‌కు ది.03.12.2018న మహిళా పోలీస్‌స్టేషన్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు గారు మాట్లాడుతూ...కాలేజీ, స్కూల్స్ మరియు వివిద ప్రాంతాలలో అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించారు, యువత ఎక్కువగా ప్రేమ పేరుతో మైనర్ బాలికలను నగరానికి బయట ప్రదేశాలకు తీసుకు వెళ్ళుతున్నారని, ఈ పట్టుబడిన వారు నున్న, రామవరప్పాడు ఫ్లైఓవర్, ముస్తాబాద్, కొండపల్లి కిల్లా, గుణదల కొండ, పద్మావతీ ఘాట్, కృష్ణవేణి ఘాట్ ప్రాంతాలలో ఎక్కవగా 18 సంవత్సరాలలోపు అమ్మాయిలను తీసుకొని వెళ్తున్నారని, ఆయా ప్రదేశాలలో మహిళా రక్షక్ సిబ్బంది తిరిగి వారిని పట్టుకుని మైనర్ బాలికలను వారి తల్లిదండ్రులకు తెలియకుండా తీసుకొని వెళ్ళితే చట్టప్రకారము చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిర్భయా చట్టం మరియు ఇతర చట్టాల గురించి వారికి తెలియచేసి ఇక నుండి అయిన వారిలో మార్పు రావాలని తెలిపారు.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు, మహిళా మిత్ర కౌన్సిలర్‌లు శ్రీ నాగేశ్వరరావు, శ్రీమతి జ్ఞానేశ్వరి, శ్రీమతి రోజా, శ్రీమతి విజయలక్ష్మీ, శ్రీమతి మేరి, శ్రీమతి సునీత, శ్రీమతి లక్ష్మీ మరియు మహిళా రక్షక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --